క్లుప్తంగా

నేడు వీరాంజనేయులు ప్రచారం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలో శనివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేయనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్ శుక్రవారం తెలిపారు. ఉదయం 7.30 గంటలకు మండల కేంద్రంలోని సహకార సంఘం సొసైటీ కార్యాలయం నుంచి ప్రచారం ప్రారంభిస్తారన్నారు. ఉదయం 10.30 గంటలకు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బహిరంగ సభ ఉంటుందన్నారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించండి



ప్రచారం చేస్తున్న పేరం గోకుల్‌నాథ్ రెడ్డి.

తాడిపత్రిటౌన్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని పేరం నాగిరెడ్డి తనయుడు పేరం గోకుల్‌నాథ్ రెడ్డి, ఆకుల పెద్దనాగిరెడ్డి ప్రచారం చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో వారు ఎమ్మెల్యే పెద్దారెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. వారు ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి జగనన్న సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో నాగార్జునరెడ్డి, శివారెడ్డి, లక్ష్మీరాయణరెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మద్దతు తెలిపిన నాయకులు

తాడిపత్రిరూరల్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారెడ్డికి శుక్రవారం రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు నాగార్జునరెడ్డితో పాటు పలువురు మద్దతు ప్రకటించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి మద్దతుగా నిలవాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి మద్దతిచ్చామన్నారు. వారితో ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధికి సహకారం అందిస్తానన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండి



ఓటు అడుగుతున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిరూరల్: సంక్షేమానికి పెద్దపీట వేసిన వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 33వ వార్డులోని నందలపాడులో సోమవారం ఆయన ప్రచారం చేశారు. తాడిపత్రిలో అభివృద్ధి కొనసాగాలంటే ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేయాలన్నారు. సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి



పుట్లూరులో ప్రచారం చేస్తున్న భూమిరెడ్డి సునీత

పుట్లూరు: సంక్షేమం, అభివృద్ధి కొనసాగడానికి జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని శింగనమల మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ భూమిరెడ్డి సునీత కోరారు. శుక్రవారం ఆమె మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ బ్యాలెట్ నమూనాను చూపి 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భూమిరెడ్డి నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్షయ తృతీయ సందడి



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న నగల దుకాణం

తాడిపత్రి అర్బన్: అక్షయ తృతీయ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని బంగారు నగల దుకాణాలు కిటకిటలాడాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేసేందుకు మహిళలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపారు. శుభం కలుగుతుందన్న నమ్మకంతో ఉదయం నుంచే బంగారం కొనేందుకు షాపుల వద్ద క్యూ కట్టారు. దీంతో బంగారం దుకాణాలన్నీ కస్టమర్లతో కళకళలాడాయి. అలాగే అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక రాఘవేంద్రస్వామి ఆలయంలో స్వామి బృందావనానికి గంధ లేపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

అడ్డంకులు అధిగమించి.. అభివృద్ధిపథం

తాడిపత్రి.. ఈ పేరు వింటేనే ఒకప్పుడు ఫ్యాక్షన్ గుర్తుచ్చేది. వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలిచాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఫ్యాక్షన్ గొడవలను రూపుమాపారు. మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. టీడీపీ నాయకుడు, మున్సిపల్ చైర్మన్ అభివృద్ధికి అడుగడుగునా అడ్డు పడుతున్నా ఎమ్మెల్యే వాటికి ఎదురొడ్డి పనులు పూర్తి చేయిస్తూ పట్టణ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు.

- తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధికి అడ్డుగా మున్సిపల్ చైర్మన్ జేసీ
- వాటికి ఎదురొడ్డి పనులు పూర్తి చేసిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి



రూ.24 కోట్లతో నిర్మించిన వంద పడకల ఆస్పత్రి



రూ. 20 కోట్లతో ఏర్పాటు చేసిన రింగ్ రోడ్డు

తాడిపత్రిరూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2019లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొలవుదీరాక తాడిపత్రి రూపురేఖలు మారిపోయాయి. వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యేగా పెద్దారెడ్డి గెలవడంతో ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చారు. మొదటి నుంచి వైఎస్ కుటుంబానికి ఎమ్మెల్యే కుటుంబం సన్నిహితంగా ఉండటంతో ఎక్కువ నిధులు రాబట్టడానికి వీలు కలిగింది. ఒకవైపు టీడీపీ నాయకుడు, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డంకులు సృష్టిస్తూ కోర్టులను ఆశ్రయిస్తున్నా... మరోవైపు ఎమ్మెల్యే తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాటికి ఎదురొడ్డి పనులు పూర్తి చేస్తున్నారు. తాడిపత్రి ప్రజల కలగా ఉన్న వంద పడకల ఆస్పత్రికి



హరిజనవాడలో వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.20 కోట్లు మంజూరు చేశారు. పనులు ప్రారంభమైన రెండు ఏళ్ల కాలంలో ఆస్పత్రి ప్రారంభించారు. వంద పడకల ఆస్పత్రి తాడిపత్రికి సరిహద్దుగా వున్న మూడు జిల్లాలకు సేవలందిస్తోంది. తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు, స్టీల్ ప్లాంట్, గ్రానైట్, కడప స్లాబ్ యూనిట్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీటి కారణంగా భారీ నుంచి అతి భారీ వాహనాలు రోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. పట్టణంలోని రోడ్డు దెబ్బతినడంతో వాటిని మళ్లించేందుకు రూ.20 కోట్లతో రింగ్ రోడ్డును అభివృద్ధి చేసి తారు రోడ్డును వేశారు. రూ.1.80 కోట్లతో పట్టణంలోని పాతకోట, దిన కూరగాయల మార్కెట్ వద్ద హరిజనవాడలో వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌ల పనులు చేపట్టారు. హరిజన వాడలోని హెల్త్ క్లినిక్ ప్రారంభించి రోగులకు వినియోగంలోని తెచ్చారు. పాతకోట వద్ద పనులు పూర్తి కావచ్చాయి. హిందూ శ్మశాన వాటికలో మృతదేహాలను గ్యాస్ మిషన్ ద్వారా దహనం చేసేందుకు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన పనులు చివరి దశకు వచ్చాయి.

సిమెంట్ రోడ్లకు రూ.కోట్ల వ్యయం

15వ ఫైనాన్స్ కింద రూ.7 కోట్ల వ్యయంతో టీచర్స్ కాలనీ, సుంకుళమ్మ పాలెం, డీఎస్పీ కార్యాలయం, శ్రీనివాసపురం తదితర ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు వేశారు. గడప- గడప కింద పట్టణంలోని 30 సచివాలయల పరిధిలో రూ.6 కోట్లతో సిమెంట్ రోడ్డు వేశారు. ఎన్నో ఏళ్లుగా ఎస్టీపీ-1, ఎస్టీపీ-2ల పరిధిలో అండర్ డ్రైనేజీ మరమ్మతులను రూ.1.50 కోట్ల వ్యయంతో పూర్తి చేశారు. పట్టణ ప్రజల మంచినీటి అవసరాల కోసం కోటి రూపాయలతో కొత్తగా బోర్లు, పైపులైన్లు పనులు చేపట్టారు. పట్టణంలోని నందలపాడులోని వాటర్ ట్యాంకుకు పంపింగ్ లైన్, పైపులైన్ పనులకు 20 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఇంటింటికీ కుళాయి కింద రూ.200 చొప్పున 1840 కనెక్షన్లు ఇచ్చారు. పట్టణంలోని పప్పూరు క్రాస్‌లో రూ.80 లక్షల వ్యయంతో పైప్‌లైన్‌తోపాటు సిమెంట్ రోడ్డును నిర్మించారు. నాడు-నేడు పథకం కింద రూ.6 కోట్లతో పాతకోట, సుధ శ్రీరాములు పాఠశాలతోపాటు పలు పాఠశాలల్లో ఆధునీకరణ పనులు జరిగాయి. పట్టణ, రూరల్ ప్రజల సౌకర్యార్థం సొంత డబ్బుతో పెన్నానది ఒడ్డున కొత్త బ్రిడ్జి వద్ద వైఎస్సార్ గ్రామీణ పార్కును ఏర్పాటు చేశారు. 2019కి మందు పట్టణంలోని గంప వ్యాపారులు, చిరువ్యాపారులు మున్సిపల్ రుసుం పేరుతో ఇబ్బందులు పడేవారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి అనుచరులు మున్సిపల్ టెండర్‌తో నిబంధలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తాలను వసులు చేసేవారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎన్నికల్లో విజయం సాధించడంతో మున్సిపల్ రుసుంను రద్దు చేసి వ్యాపారులకు ఉపశమనం కలిగించారు. పట్టణంలో నాన్‌వెజ్ మార్కెట్ లేక వ్యాపారులు ఇబ్బందులు పడేవారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని దినకూరగాయల మార్కెట్ వద్ద కేతిరెడ్డి నాన్‌వెజ్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. మార్కెట్ ప్రారంభం కాకుండా జేసీ చేసిన పలు రకాల ప్రయత్నాలను ఎమ్మెల్యే పెద్దారెడ్డి తిప్పి కొట్టారు.

అభివృద్ధి పనులకు జేసీ అడ్డంకులు

మున్సిపల్ చైర్మన్ జేసీ అడ్డుపడకపోతే పట్టణం మరింత అభివృద్ధి చెందేది. మున్సిపాలిటీకి రూ. 65 కోట్ల నిధులు అమృత్ పథకం కింద మంజూరయ్యాయి. నెలలు గడుస్తున్నా వాటికి మున్సిపల్ చైర్మన్ జేసీ ఆమోదం తెలపక పోవడంతో నిరుపయోగంగా మారాయి. ఈ నిధులతో పట్టణంలో పూర్తి స్థాయిలో పైప్‌లైన్లు, సిమెంట్ల రోడ్ల మరమ్మతు చేపట్టేవారు. వివిధ పథకాల కింద మంజూరైన రూ.25 కోట్ల నిధులకు సంబంధించిన టెండర్లు వేశారు. వాటికి సంబంధించిన వర్క్ ఆర్డర్ ఇవ్వడానికి జేసీ ప్రభాకర్‌రెడ్డి నిరాకరిస్తూ వస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత ఆమోదిస్తానంటూ దాదాపు 8 నెలలుగా పెండింగ్ పెడుతూ వస్తున్నారు. సకాలంలో ఆమోదం తెలిపి వుంటే పట్టణంలోని పలు చోట్ల సిమెంట్ రోడ్లు వేయడం జరిగేది. నాడు-నేడు కింద లక్షలాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను జేసీ అడ్డుకున్నారు. పనికిరాని వాదనలతో అడ్డుకోవడమే కాక కోర్టు నుంచి స్టే తెచ్చారు. ప్రస్తుతం



జేసీ అడ్డుకోవడంతో పట్టణ పోలీసు స్టేషన్ వద్ద దిష్టిబొమ్మలా ట్రాఫిక్ కంట్రోల్ పోలీసుస్టేషన్

నిర్మాణానికి ఉపయోగించిన స్టీల్ తుప్పు పడుతోంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తాడిపత్రిలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పట్టణ పోలీసు స్టేషన్ పక్కన ట్రాఫిక్ కంట్రోల్ పోలీసు స్టేషన్‌ను సొంత ఖర్చుతో నిర్మించేందుకు ఎమ్మెల్యే పెద్దారెడ్డి పనులు ప్రారంభించారు. ఈ పనులను అడ్డుకోవడమే కాక కోర్టు నుంచి స్టే తీసుకురావడంతో అర్థాంతరంగా పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం పోలీసులు సీజ్ చేసిన వాహనాలకు రక్షణగా ఉంటూ దిష్టిబొమ్మను తలపిస్తోంది.

ముఖ్యమంత్రితోనే తాడిపత్రి అభివృద్ధి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వల్ల తాడిపత్రిలో అభివృద్ధి సాధ్యమైంది. తాడిపత్రికి కోట్లాది రూపాయలు నిధులను మంజూరు చేశారు. పట్టణంలో నాడు -నేడు కింద పాఠశాలలను అధునీకరించారు. గతంలో ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు వెళుతున్నారంటే ముఖ్యమంత్రి చలువే. టీడీపీ హయంలో నీటి సమస్యతో ఇబ్బంది ఉండేది. ప్రస్తుతం నీటి సమస్య లేదు.

– షబ్బీర్, తాడిపత్రి

వైద్య సదుపాయాలు భేష్



వంద పడకల ఆస్పత్రికి పక్కా భవనాలు నిర్మించడంతో రోగులకు ఆధునిక వైద్యం అందుతోంది. ఇతర ప్రాంతాలకు మెరుగైన చికిత్స కోసం రోగులు వెళ్లనవసరం లేదు. రింగ్ రోడ్డును పునరుద్ధరించి తారు రోడ్డు వేయడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కృషి వల్ల వంద పడకల ఆస్పత్రికి పక్కా నిర్మాణాలు, రింగ్‌రోడ్డుకి నిధులు మంజూరయ్యాయి.

– ప్రతాప్‌రెడ్డి,
వాటర్ వర్క్ రోడ్డు, తాడిపత్రి

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందాం



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



హాజరైన అభిమానులు, పార్టీశ్రేణులు

- శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

నార్పల: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని శింగనమల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కోరారు.శుక్రవారం ఆయన మండల కేంద్రంలో బహిరంగ సభలో పాల్గొని ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. ఆయనతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. వారు మండల కేంద్రానికి చేరుకోగానే కార్యకర్తలు డప్పు,వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. భారీ జనసంద్రం మధ్య ర్యాలీ జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు మాట్లాడుతూ టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దన్నారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ పేదల ప్రభుత్వమన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చేసిందన్నారు. మండల వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ముఖ్యంగా నార్పల కూతలేరు వంతెన, బొందలవాడ రోడ్డు, మసీదు కట్ట వంతెన, చైతన్య కాలనీ వద్ద వంతెనతో పాటు పలు రహదారులతో పాటు చాల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మంచికి అడ్డు వచ్చే చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెబుదామన్నారు. మంచి చేసే జగనన్న ప్రభుత్వానికి అండగా ఉందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, జెడ్పీ వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, సర్పంచు మన్నీల సుప్రియ, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు ఖాదర్‌వలిఖాన్, మొరుసు రమణారెడ్డి, సంజీవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్, నాయకులు బాలనాగి శీనా, దాడితోట భాష, గుత్తి గోపాల్ రెడ్డి, భూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

శింగనమల: మండలంలోని పెద్ద జలాలపురానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మంచాల శివ, ఎం.ఆదెన్న, ఆంజనేయులుకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్దారెడ్డి

40 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రిరూరల్: స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో 40 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి మద్దతుగా నిలవడానికి వైఎస్సార్‌సీపీలో చేరామని వారు తెలిపారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి



ఓటు అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కేతిరెడ్డి పెద్దారెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్యే కుమారులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి , కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. మండలంలోని కావేటిసముద్రం, వరదాయపల్లి గ్రామాల్లో శుక్రవారం వారు వేర్వేరుగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో వారు ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోసారి జగనన్న ప్రభుత్వం రావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, పుల్లారెడ్డి, శంకర్‌రెడ్డి, రమణారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, చెన్నారెడ్డి, క్రిష్ణారెడ్డి, ఓబులేసు, శంకర్, నాగరాజు, పాపిరెడ్డి, రాజారెడ్డి, సత్తిరెడ్డి, నారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, విజయ్‌కాంత్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, చంద్ర, విశ్వనాథ్, శ్రీరంగ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ జోరు



19వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి కేతిరెడ్డి రమాదేవి



ఏటిగడ్డపాలెంలో ఓటు అడుగుతున్న పెద్దకోడలు అర్చితారెడ్డి



35వ వార్డులో ప్రచారం చేస్తున్న చిన్న కోడలు మౌనామృతారెడ్డి

తాడిపత్రి నియోజకవర్గవ్యాప్తంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి విజయం కోసం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం జోరుగా చేస్తున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని ఓటర్లకు సూచించారు.

తాడిపత్రిరూరల్: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని 19వ వార్డులో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, టైలర్స్ కాలనీ, ఏటిగడ్డపాలెంలో ఎమ్మెల్యే పెద్దకోడలు అర్చితారెడ్డి, 35వ వార్డులో చిన్నకోడలు మౌనామృతారెడ్డి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందన్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు.

యాడికి: ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మరో పర్యాయం ఎమ్మెల్యేగా గెలిపించాలని బాలా రమేష్ బాబు ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని అప్పయ్య స్వామి దేవాలయం వీధి, రాఘవేంద్ర కాలనీలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎరికలప్ప, సుబ్బారెడ్డి, రవి శంకర్ రెడ్డి, మహేష్, ఓ లక్ష్మిరెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండల కేంద్రంలోని రామకోటి కాలనీలో శుక్రవారం సీవీరామన్ విద్యా సంస్థల చైర్మన్ బిందెల భాస్కర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి, ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు.

యాడికి: మండలంలోని కోనుప్పలపాడు, పిన్నేపల్లె గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం చేశారు. దళితుల సంక్షేమం, అభ్యున్నతి కోసం సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపీగా శంకర్ నారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి హనుమంతు మాదిగ,నాయకులు కుళ్లాయప్ప, ఆది, నాగరాజు, రామాంజినేయులు, చిన్న రాముడు, కేశవ, శిలువయ్య, అగ్గిరాముడు తదితరులు పాల్గొన్నారు.



యాడికి అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద సంక్షేమ పథకాలను వివరిస్తున్న బాలా రమేష్ బాబు



పెద్దపప్పూరు మండలం రామకోటి కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



యాడికి మండలం పిన్నేపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోండి



గార్లదిన్నె మండలం కోటంకలో కవాతు నిర్వహిస్తున్న ఐఆర్‌పీ బలగాలు



పెద్దవడుగూరు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ రోషన్, ఎస్ఐ శ్రీనివాసులు.

గార్లదిన్నె: మండలంలోని కోటంక, మర్తాడు, యర్రగుంట్ల గ్రామాల్లో సీఐ శ్రీధర్, ఎస్ఐ మహమ్మద్ గౌస్, ఆధ్వర్యంలో శుక్రవారం ఐఆర్‌పీ దళాలతో కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమన్నారు.అన్ని గ్రామాల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియో గించుకోవాలన్నారు కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఫిరోజ్ ఖాన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు యాడికి రూరల్ సర్కిల్ సీఐ రోషన్, పెద్దవడుగూరు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దవడుగూరులోని పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండలంలో వివిధ గ్రామాల్లో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ లోకేశ్వరి, ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి తనిఖీ చేశా రు. వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్,మరుగు దొడ్లు సౌకార్యాలు వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.